# చందాదారులకు ముఖ్యవిజ్ఞప్తి!

ఎటువంటి లాభాపేక్షా లేకుండా, కేవలం తెలుగు సాహిత్యం – ముఖ్యంగా కథాసాహిత్యం – పట్ల ఉన్న అభిమానం, అనురక్తితో **'రచన'**ను ప్రారంభించిన (డిసెంబరు, 1991) నాటి నుంచీ అవిశ్రాంతంగా పాఠకులకు అందిస్తూ రావడం జరుగుతోంది.

- గత 22 సంవత్సరాలలో మూడుసార్లు మాత్రం, తప్పనిసరి పరిస్థితులలో, పత్రిక ధరను స్వల్పంగా పెంచడం జరిగింది.
- ప్రతీసారీ, అవసరమైనా కూడా, పత్రిక ధర పెరుగుదలను రు.5/–కి మించకుండా నియంత్రించడమైనది.
- చివరిసారిగా ఐదేళ్ల క్రితం (జనవరి, 2009) పత్రిక ధరను పెంచి రు.25/– చేయడమైనది.
- గత దశాబ్ద కాలంలో అన్ని ధరలూ అనూహ్యంగా పెరిగే యన్న విషయం సర్వవిదితం.
- న్యూస్‌ప్రింట్ మొ॥ వాటి ధరలూ, ముద్రణా ఖర్చులూ, రవాణా ఖర్చులూ – ఒకటేమిటి పత్రిక నిర్వహణకు సంబంధించిన అన్నిరకాల వ్యయాలూ – కొండంతలుగా పెరిగిపోయేయి.
- చివరికి చందాదారులకు పత్రిక పంపే బ్రవున్ పేపర్ కవర్ ధర కూడా గణనీయంగా పెరిగిపోయింది.
- చందాదారులకు పంపే ప్రతి ఒక్క ప్రతికీ, అధీకృత పోస్టేజిగా రు.0–70 మాత్రమే చెల్లించాలి. అయితే అందుకు సరిపడా డినామినేషన్ స్టాంపులు పోస్టల్ డిపార్ట్‌మెంట్ వారు విడుదల చేయని కారణంగా రు.0–75 చెల్లిస్తూ రావడం జరుగుతోంది. ఈ వ్యయమే నెలకి భారీగా ఉంటోంది. దీనికితోడు పోస్టేజీ కాకుండా, సర్వీసు ఛార్జీ కట్టాలి పోస్టల్ డిపార్ట్‌మెంట్ వారికి. దీని ఖరీదు మూడేళ్ల క్రితం రు.0–15 నుంచి రు.0–30కి పెరిగింది.
- ఒక్క ఊరట ఏమంటే పోస్టల్ రేట్లు మాత్రం పెరగలేదు ఇటీవలి కాలంలో! ఇకముందు పెరగవన్న ధీమా లేదు.

ఇలా చెప్పుకుంటూ పోతే చాలా రకాలుగా పత్రికా నిర్వహణా వ్యయం భారీగా పెరిగిపోయి విశ్వరూప స్థాయిని చేరుకొంది.

కర్ణుడి చావుకి కారణాలనేకం అన్నట్లుగా ఉంది పత్రికా నిర్వహణ పరిస్థితి.

ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో పత్రిక మనుగడ కోసం పత్రిక ధరను రు.5/– మాత్రమే పెంచుతున్నాము.

తదనుగుణంగా సబ్‌స్క్రిప్షన్ రేట్లను స్వల్పంగా సవరిస్తున్నాము.

విదేశీ సబ్‌స్క్రిప్షన్ రేట్లను, పోస్టల్ రేట్లు పెరగని కారణంగా, యథాతథంగా ఉంచుతున్నాము.

**విడి ప్రతి వెల : రు. 30/- :: US $ 7**

**స్వదేశీ చందా వివరాలు :**

24 సంచికలకు :: రు. 700 మాత్రమే!
(రు. 20 ఆదా!)
36 సంచికలకు :: రు. 1050 మాత్రమే!
(రు. 30 ఆదా!)
48 సంచికలకు :: రు. 1400 మాత్రమే!
(రు. 40 ఆదా!)
60 సంచికలకు :: రు. 1750 మాత్రమే!
(రు. 50 ఆదా!)
100 సంచికలకు :: రు. 2800 మాత్రమే!
(రు. 200 ఆదా!)
జీవిత చందా : రు. 7000 మాత్రమే!

**విదేశీ చందా వివరాలు : (మార్పులేదు)**

**సర్ఫేస్ మెయిల్ ద్వారా**
12 సంచికలకు - US $ 66 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 330 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 400

**ఎయిర్ మెయిల్ ద్వారా**
12 సంచికలకు - US $ 105 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 368 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 450

**గమనిక :**

- ప్రస్తుత స్వదేశీ చందాదారుల కాలపరిమితిలో మార్పు ఉండదు. చందా పొడిగించుకునేటప్పుడు మాత్రం కొత్త రేట్లు వర్తిస్తాయి.
- సవరించిన రేట్లు **డిసెంబరు, 2013** సంచిక నుండి అమల్లోకి వస్తాయి.
- పాత బకాయిదారులు తమ తమ బకాయిలను సవరించిన రేట్ల ప్రకారం చెల్లించాలి.
- ఇక మీదట కొత్త చందాదారులు / పొడిగింపు చందాదారులు / పాత బకాయిదారులు నవంబరు, 2013 సంచిక నుండి ప్రచురింపబడుతున్న చందా కూపన్లను మాత్రమే పూర్తిచేసి పంపాలి. పాత సంచికలలోనివి వాడరాదు.

రచనాభిమానులందరూ ఈ స్వల్పభారాన్ని భరించి పత్రిక నిరంతర ప్రచురణకు ఎప్పటిలా తమ సహకారాన్ని అందించగలరని ఆశిస్తున్నాము.

– సంపాదకుడు

సంపుటి : 13
సంచిక : 9
డిసెంబరు : 2013

253

# రచన
ఇంటింటి పత్రిక

పేజీలు : 100
వెల : ` 30/-

ముఖచిత్రం : పుస్తక పఠనం :: చిత్రకారుడు : బాపు

చిరునామా : 1-9-286/2/P; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర);
హైదరాబాద్ - 500 044 :: ఫోన్ : 040 - 2707 1500
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com : Visit : www.rachana.net*

సంపాదకీయం..... 5

## కథలు

నలుపు తెలుపు
- ఎ.జి. కృష్ణమూర్తి 18

ఆహ్లాదకర కథల పోటీలో... బహుమతి పొందిన కథ...
అందరూ బాగుండాలి కద?
- టి.యస్.ఎ.కృష్ణమూర్తి 27

మారుతున్న కుటుంబ సంబంధాల కథల పోటీలో...
బహుమతి పొందిన కథ...
పోటీ కాదిది స్వారంభం - 'శ్రీవాజు' 37

కథాపీఠం కథ ...
అర్ధరాత్రి అలజడి
- రుక్మిణీ నాగేంద్రనాథ్ 46

కథాపీఠం కథ ...
ద్వారం - కండ్లకుంట శరత్‌చంద్ర 51

కన్నీటికి దూరంగా... దుఃఖానికి దూరంగా...
- వి.ఎస్.ఎస్. హేమ 63

ఆడ దరి - కె.వి. రమణరావు 71

## సీరియల్ రచనలు

సరిగంగ స్నానాలు
- భాగవతుల రామారావు 80

ఆకాశవాణిలో నా అనుభవాలు
- డి. వెంకట్రామయ్య 88

అమెరి'కాకమ్మ'కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 94

## శీర్షికలు

ఉత్తర రచన 6

పజిలింగ్ పజిల్ - 253
నిర్వహణ : సుధామ 8

సాహితీ వైద్యం
- వసుంధర 11

అమృతవర్షిణి - డా॥ కె.వి.రమణ 17

## అక్కడక్కడక్కడా

బాపు కార్టూన్లు

### వచ్చే సంచికలో...

డా॥ కె. వివేకానందమూర్తి తాజా కథ
**శుచిరో అస్మాకా**

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika. All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





**మార్కెటింగ్**

**పచిపాల మార్కెటింగ్**
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్‌నగర్, హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702

*సంపాదకుడు*
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**
*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'


***The Only Magazine Administered by Writers***

మనిషి మానసిక వికాసానికి పుస్తక పఠనం ఒక అత్యంత ఆవశ్యకరమైన అవసరం.

1950కి పూర్వం పఠనాసక్తి విద్వత్తుగల వారికే పరిమితమైందని అంటారు. అప్పటికి పుస్తకాలుగానూ, పత్రికలలోనూ వచ్చిన రచనలు చదివే సామాన్య పాఠకులు స్వల్పం – ముఖ్యంగా స్త్రీలు.

అప్పటికి దాకా సామాన్య పాఠకులలో పఠనాసక్తిని పెంచినవి కొవ్వలి, జంపన రచనలంటారు. ఆ మీదట పుంఖాను పుంఖాలుగా వెలువడిన డిటెక్టివ్ నవలలు సామాన్య పాఠకులను ఆకట్టుకుని పఠనాసక్తిని పెంపొందించడం జరిగింది. ఈ కాలంలోనూ సామాన్య స్త్రీ పాఠకుల సంఖ్య కొంతలో కొంత పెరిగినా అది గణనలోకి రాదు. కానీ ఈ ప్రభంజనం ఆధునిక రచయిత్రుల ప్రావిర్భావానికి అంకురార్పణ చేసింది.

1960–70లలో రచయిత్రులు గణనీయంగా రచనలు – ముఖ్యంగా సీరియల్ నవలలు – చేయడం మొదలు పెట్టేరు. తెలుగు పాఠకులను ఒక సునామీ ముంచెత్తిన చందాన ఈ రచనలు లెక్కకు మిక్కిలి వెలువడ్డాయి. ఇవి చదివే పాఠకుల సంఖ్య వారం వారానికీ వందలకూ, వేలకూ పెరుగుతూ పోయింది. పత్రికలకి కాసుల వర్షం కురిపిస్తూ, సర్క్యులేషన్‌ని గణనీయంగా పెంచేయి.

చాలామంది స్త్రీ పాఠకులు రచయిత్రులుగా రూపాంతరం చెంది పత్రికలు కల్పవృక్షాలుగా మారేరు. వీరిలో ముఖ్యంగా పేర్కొనదగిన వారు కోడూరి కౌసల్యాదేవి, యద్దనపూడి సులోచనారాణిగారలు. ఈ నాటికీ అప్పటి వీరి నవలలు మరలా మరలా అచ్చుకాబడ్తూ ఉండడం – తరం మారినా – వాటికి ఆదరణ లభిస్తూ ఉండడం కాదనలేని సత్యం!

ఆ రోజుల్లో పత్రికల్లో రచయిత్రుల రచనలు మాత్రమే ప్రచురింపబడతాయనే నమ్మకం రచయితల్లో ప్రగాఢంగా నాటుకుపోయి, ఎందరో రచయితలు రచయిత్రులుగా మారిపోయేరు. నిజంగా రచయిత్రులే రాసినా ఎవరో రచయిత దొంగ పేరుతో రాసుంటాడనుకోవడం పరిపాటి అయింది. *'నువ్వేనా ఫలానా రచయిత్రివి?'* అని తరచూ పరాచికాలాడుకోవడం రచయితల గుంపుల్లో సామాన్యమైపోయింది.

ఏదేమైనా ఈ ప్రభంజనం పాఠకుల సంఖ్యను అత్యంత గణనీయంగా పెంచిందన్నది కాదనలేని సత్యం! చిన్నపిల్లలు, యుక్తవయస్కులు, వయసు మీరిన వారు అన్న విచక్షణ లేకుండా అందర్నీ ఆకట్టుకున్నది – ముఖ్యంగా మధ్యతరగతి స్త్రీలను.

*'పుస్తకం హస్త భూషణం'* అన్న నానుడి సార్థకమైంది.

గత పాతికేళ్లుగా 'పుస్తక ప్రదర్శనలు' క్రమం తప్పకుండా ప్రతీ ఏడాదీ వివిధ ప్రదేశాలలో సమర్థవంతంగా నిర్వహించబడుతూ ఉండడం ఇందుకు తార్కాణం!

ఈ నెల 7వ తేదీ నుంచి 15వ తేదీ వరకూ 'ఎన్‌టిఆర్ స్టేడియం'లో 'పుస్తక ప్రదర్శన' జరగనున్నది.

బాపుగారు కథాచిత్రాలలోనూ, చలన చిత్రాలలోనూ ఏదో రూపేణా పుస్తకానికి చోటు కల్పిస్తారన్నది అందరికీ తెలిసిన విషయమే! పైన ఉదహరించిన ప్రభంజనం వీస్తున్న కాలంలో బాపుగారు చిత్రించిన చిత్రమే ఈ సంచిక ముఖచిత్రం!

శాయి

**253**

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

# ఉత్తరం రచన

The way you have paid rich tributes to Late Sri Karunakar is highly commendable. Telugu periodicals owe a lot to him and the Oct/Nov, 2013 issues of Rachana is a benchmark to pay homage to the late artist.

The traditions and culture of Rachana are reflected in these issues.

- P.V.Ramana Rao(Electron)(Hanamkonda)

*'ఆంతరంగికులు'* – కవనశర్మగారి కథ హృదయంవున్న ఎంతమందినో సున్నితంగా స్పృశించి, బాధ రేపి, మళ్ళీ ఊరట కలిగించింది.

రామారావులాంటి మంచి మనస్కులూ, సున్నిత హృదయులూ ఎంతమందో ఈ సమాజంలో! వాళ్ళందరికీ యిదే పశ్న ఎదురవుతుంది. హృదయం అంటూ వుంటే అది ఎప్పుడైనా గాయపడక తప్పదేమో!

ఒక మనిషి జీవితాన్ని ప్రశాంతంగా నడిపించగల శక్తీ, అశాంతిమయం చెయ్యగల శక్తీ ఒక స్నేహితుడికే వుంటాయ్. మంచి స్నేహితుడు దొరకటం కూడా జీవితంలో పెద్ద అదృష్టమే! ప్రసాదు నా పేరెందుకు చెప్పలేదు అన్న రామారావు పశ్న హృదయాన్ని కలచి వేస్తుంది. కథ ముగింపులో రామారావు భార్య చెప్పిన జవాబు హృదయం వున్న మనిషికి ధైర్యం చెప్పేలావుంది. హృదయం వున్న మనిషిగానే జీవించాలన్న సంకల్పాన్ని మరింత పటిష్టం చేసేదిగా వుంది.

*– దర్భా లక్ష్మీ అన్నపూర్ణ (బెంగులూరు)*

అక్టోబర్ మాసంలో కథలు –

కృష్ణమూర్తిగారి *'కొండంత తిమిరం గోరంత దీపం'* చాలా బాగుంది. శైలి గొప్పగా, సులభంగా వుండి ప్రతి మాట చదవకుండా ఉండలేకపోయాను. ప్రతివాళ్ళు అన్నీ చెప్పేవాళ్ళే కాని సమస్యను పరిష్కారం చేయరు. అరవింద్–సంధ్యల ద్వారా కృష్ణమూర్తిగారి నాలుగు సలహాలు పాటిస్తే మనం, ప్రజలు బాగుపడతారు. కొంచెం కొంచెం చేసే వాళ్ళకు గూడా యింకా చేయాలని ఈ కథ స్ఫూర్తి నిస్తుంది.

ఎన్. జగదీశ్వరిగారి *'బంగారు పట్టీలు'* నచ్చింది. ఈ కథను చదివిన తరువాతనైనా ప్రజలు బంగారం మీద మోజు తగ్గి కొనడం మానే యాలి.

*– కె.నాగయ్య (హైదరాబాద్)*

నవంబరు సంచికలో నా కథ –

*'చినికి చినికి గాలివాన'*లో కథా నాయకుడి పేరులో పొరపాట్లు దొర్లాయి. మొదట్లో 'మోహనరావు'గా, తర్వాత 'కృష్ణమోహన్'గా ప్రస్తావించబడ్డాడు.

క్షంతవ్యుణ్ణి.

*– ఎ.జి.కృష్ణమూర్తి (హైదరాబాదు)*

రచన' నవంబరు సంచికకి ముచ్చటగా మూడు అంశాలు పత్రికకు కావలసిన అందచందాలు సమకూ ర్చాయి.

కాలం సెలయేట్లో కొట్టుకుపోయే గులకరాయి; మనసు పొరల్ని అంటుకున్న సూదంటురాయి; జ్ఞాపకాల పొత్తిళ్లలో వెన్నెల రేఖ అని 'నిన్నంటే నా కిష్టం'లో అపూర్వ కవితా నైపుణ్యాన్ని, లాలిత్యాన్ని, సౌరభాన్ని కరుణాకర్ రేఖా చిత్రంలో కిరణ్‌ప్రభ కవిత వేయి దీపాల కాంతిని విరజి మ్మింది.

పత్రికలో అక్కడక్కడా తన కుంచె, మేధాచమత్కారాలతో, రేఖాచిత్రాలతో పుస్తకానికి ఒక కాంతినీ, ఒక స్థాయినీ సంపాదించి పెట్టిన చంద్ర కార్టూనులు పత్రికకు దీపావళి ప్రత్యేక అలంకారాలు.

ఎజికెగారి *'చినికి చినికి గాలివాన'* – హృదయాన్నీ, మేధస్సునూ, మనస్సునూ స్పదింపజేసిన దంపతుల కథ. అతుల&ఉ, మోహనరావుల స్వభావ చిత్రీకరణ, ఉద్రేక ఉద్వేగానుభవాలు, బయటకు చెప్పలేక లోలోన మగ్గిపోయే మాటల మల్లెలు – అన్నీ కథకు కొత్తదనం ఇస్తే, వాటికి నివారణోపాయం అదించి పుణ్యం కట్టుకొన్న స్నేహితుని సలహాతో కథకు సంపూర్ణత్వం చేకూరింది.

*– డా॥ శివభూషణం (కర్నూలు)*

**వచ్చే సంచికలో ప్రారంభం**

**వసుంధర నవల**

## చిలకా ఎగిరిపో!

# కిరణ్‌ప్రభ చిటారుకొమ్మ చిరునామా

అముద్రిత (2006) (కవితాసంపుటి) సౌజన్యంతో

## నువ్వొంటే

**ఆ**శల దీపం చూపించు
చిమ్మచీకటి చీలుస్తూ పయనిస్తా!
స్నేహహస్తం అందించు
పాతాళ కుహరాలను ఛేదించి పైకి వస్తా!!

*(మార్చి 1988)*

రేఖాచిత్రం



శ్రీ గాడేపల్లి వెంకటశాస్త్రి (1913-57) స్మారక కథల పోటీలో బహుమతి (`1500/-) పొందిన కథ

# పోటీ కాదిది ప్రారంభం

రైలు ఇంకా రాలేదు.

రైల్వే స్టేషన్‌లో కేకలు, అరుపులు, 'శబ్ద కెరటాల' కన్నా 'ఒయిజోగ్' తీపి గుర్తుల ఆలోచనా ప్రవాహం ఉధృతమైంది.

నా చిన్ననాటి స్నేహితునికి విశాఖపట్నం అంటే చాలా యిష్టం. ఆ స్నేహితుడు, రేపు కలుస్తున్నవాడు – పెట్టుకొన్న ముద్దుపేరు 'ఒయిజోగ్'.

బండి ఇంకొక అరగంట ఆలశ్యంగా వస్తుందని 'ఎనౌన్సుమెంటు'లో వార్తా కెరటాలు వినిపించేయి.

"అంటే మరో క్షణంలో వస్తుందని అర్థం అన్నమాట" అన్నాడు మా వాడు. వీడు మా రెండో కొడుకు.

నా కొడుకు చెప్పింది నిజమే!

జరిగింది ఏమిటంటే... గతంలో ఒకసారి ఒక బండి కోసం ఎదురుచూస్తున్నాము. ప్రతి అరగంటకి 'మరొక గంట ఆలశ్యంగా వస్తోం'దని వినిపించేది. కొన్ని 'అర గంటల' కునుకుపాట్లలో మాకు విసుగొచ్చింది. ఉన్నట్టుండి ఒకసారి 'మూడు గంటల ఆలశ్యం' అని మా బండి గురించి వినిపింపచేసారు. ఇంకా 'మూడు గంటలు' కునుకుపాట్లు పడాలి.

విసుగు వచ్చింది. బయటకు వచ్చేము. హాయిగా మంచి హోటల్‌లో దూరేము. తినవలసినది తిన్నాము. కాఫీలు తాగాము. 'హమ్మయ్య! బొజ్జ నిండింది' అనుకొంటూ స్టేషన్ లోకి చేరేము.

అప్పటికి అరగంట అయింది. ఇంకా రెండున్నర గంటలు 'ఆలశ్యం' మిగిలింది అనుకొన్నాము. హాయిగా సామాన్లతో ఒక బల్ల మీద కూర్చున్నాము. పక్కవాళ్ళని అడిగేము. ఆశ్చర్యం!

బండి నిశ్శబ్ధంగా రావడం... 'ఎనౌన్సుమెంటు' లేకపోవ డం... బండి పదినిమిషాలు ఆగడం... నిశ్శబ్ధంగా వెళ్ళి పోవడం జరిగి 'పది నిమిషాలు అయిం'దని చెప్పేరాయన.

మనిషికి మనిషికి మధ్యన వున్న 'కమ్యూనికేషన్' ఎంత దిగజారిందో తెలిసింది.

అప్పుడు అర్థం అయింది.

ఈ రోజుల్లో మాటలకి అర్థాలు వుండవు. అర్థాలకి మాటలు అందవు.

అందుకే అప్పటి నుంచి 'ఎనౌన్స్‌మెంటు' నమ్మము. అక్కడే ఈడిగిల పడుతున్నాము. పని వత్తిడిలోనే, ఆలోచనలు ఈగల్లాగ వాలుతాయి. ఇక ఖాళీగా వున్నప్పుడు చెప్పాలా?

ఎందుకో మా మామ్మగారు, వారి కథ గుర్తొచ్చింది.

మా మామ్మగారి పేరు 'చిన్నమ్మాయమ్మ'గారు.

మామ్మగారు మధ్యాహ్నం పూట, కథలు చెప్పేవారు. ఆ కథలు మాకు నచ్చి మళ్ళీ మళ్ళీ చెప్పించుకొనే వాళ్ళం.

ఆ అనేకానేక కథల్లో ఇప్పుడు గుర్తుకొచ్చిన కథ పేరు 'రెండు వరాలు'.

ఆ కథ సారాంశం ఏమిటంటే...

"... అనగనగా ఒక అడవిలో ఇద్దరు తపస్సు చేసేరు. దేముడు ప్రత్యక్షమయ్యాడు.

'నరుడా! రెండు వరాలు చెప్తాను. అందులో ఏదో ఒకటి అడగండి. మొదటిది... జీవితంలో చివరి వరకు కష్టపడి, ముసలితనంలో సుఖపడే వరం కావాలా? లేకపోతే... రెండోది... "జీవితంలో చివరి వరకు సుఖపడి, ముసలి తనంలో కష్టపడే వరం కావాలా?' అని అడిగేడు దైవం.

షరా మామూలే!

ఒకడు మొదటి వరం అడిగేడు. రెండోవాడు రెండో వరం అడిగేడు.

మా మామ్మగారు 'మంచి కథయిత్రి'.

ఆమె కథా వర్ణన అద్భుతమైనది.

ఆవిడ కథావర్ణనలో, మొదటి వాడి మొదటి భాగం విని ఎంతో దుఃఖపడి ఏడ్చేవాళ్ళం. అన్ని కష్టాలు వాడివి. వాడి ముసలితనపు సంతోషాల్ని, సుఖాల్ని విని ఎంతో ఆనందించే వాళ్ళం.

(మిగతా భాగం పత్రికలో చదవండి)

శివ్రాజు

# ఆడ దరి

"ఏమిటట్లా చూస్తున్నావ్?" – ఎదురుగా నులక మంచం మీద పడుకుని తననే చూస్తున్న భర్త చంద్రమునిని అడిగింది గంగ. ఇంటిముందున్న దిరిశెన చెట్టు కింద కూర్చుని దీక్షగా ఎర్రచందనం కొయ్యలో బొమ్మ చెక్కుతున్న ఆమె ఏకాగ్రత భర్త చూపుతో చెదిరింది.

"నిన్నే. బ్రహ్మ చెక్కిన చక్కని బొమ్మ మరో బొమ్మను చెక్కుతుంటే వింతగా ఉంది" – అతని కళ్ళ మెరుపు ఎర్రబడ్డ గంగ బుగ్గల మీది నుంచి ప్రతిఫలించి బొమ్మలు ఇంకా ఎర్రబడ్డాయి.

"కవిత్వం నామీదే చెబుతున్నావే. ఆ ఎంకన్న మీద రాసేదైపోయిందా" – పని ఆపి అడిగింది.

"అయిపోవచ్చింది. మొదటే నీ మీద రాస్తే ఆ వెంకన్నకే గాక పండితులగ్గూడా కోపమొస్తుంది. ఇక నీ మీద మను చరిత్రను మించిన కావ్యం రాసి నీకే అంకితమిస్తా. అల్లసాని వారే అబ్బురపడాల"

"అందరూ నన్ను మొరటుదాన్నంటారు. భార్య మీద రాస్తే ఎవరు మెచ్చుకుంటారు? ఆ కనపడని దేవతల మీద రాసి తాటాకు కట్టల్తో ఇల్లు నింపకపోతే ఈ చుట్టూ కనబడే వాటిమీద రాయొచ్చుగా"

"చంద్రుడు, రుతువులు, పువ్వులు – వీటి మీద రాస్తూనే ఉన్నాను కదా. అవి నీ కంటే అందంగా ఉంటాయా!?"

"అవి కాదు, మనకింత సేవచేస్తున్న బసవడు, పాలిచ్చే గోమాత, బొమ్మ కొయ్య తెచ్చిచ్చే చెంచయ్య, మడిలో కలుపు దీస్తా పాటలు పాడే ఎల్లమ్మ.... వీళ్ళ మీద రాయిచ్చుగా"

ఘొల్లున నవ్వాడు చంద్రముని – "పిచ్చిమొహమా కవిత్వం అట్లాంటి వాటిమీద రాస్తే పండితులు నవ్వరా. కట్టుబాట్లు అన్నిటికీ ఉన్నట్టే కవిత్వానికీ ఉంటాయి. నీకు మీ అయ్య విద్యలన్నీ నేర్పించాడుగానీ కట్టుబాట్ల గురించి చెప్పలేదు"

"కట్టుబాట్లు పట్టించుకోనుగాబట్టే బొమ్మల పని, ఇంటి పని, బయటి పని – అన్నీ నేనే చేస్తున్నాను. నువ్వు చక్కగా కూచోని కవిత్వం రాసుకుంటున్నావు" – నిష్టూరమాడింది గంగ.

"కవినై ఉండీ స్వేచ్ఛగా ఎగిరే పక్షిని పంజరంలో పెట్ట గలనా... అది సరేగానీ నువ్వెందుకు బొమ్మలెప్పుడూ పొద్దునపూటే చెక్కుతావు?"

"పొద్దున పూటైతే మనసు శాంతంగా ఉంటుంది. బొమ్మల మోకాలు సక్కగా, శాంతంగా వస్తాయి"

"నీ శాంతాన్ని ఇక్కడ భంగపరిచేదెవరబ్బా?" – హాస్యం లోకి దిగాడు చంద్రముని.

పనిముట్లని దూరంగా జరిపింది గంగ.

"మొదట్లో తోడికోడళ్ళు ఎకసెక్కం జేసేవాళ్ళు. ఇప్పుడు బావలు కూడా సూటీపోటీ మాటలంటున్నారు. నేను కట్టుబాట్లొదిలేసి కులం జెడుతున్నానంట" – ఆమె మొహం మ్లానమైంది. చంద్రముని నొచ్చుకున్నాడు. అవును, అన్నలు ఈ మధ్య తనను కూడా గంగ విషయంలో ఏదో ఒకటి అంటున్నారు. ఆమెని అనునయించబోయాడు.

ఇంతలో బయటి నుంచి గ్రామ పెద్ద ధర్మయ్య గొంతు వినిపించింది.

"ఏమంటున్నాడమ్మా చంద్రన్న. తాటాకులు సరిపోవడం లేదంటున్నాడా?" అంటూ ప్రహరీ గోడదాటి లోపలి కొచ్చాడు. అతని వెనుక రాజపురుషుల్లాంటి వ్యక్తులిద్దరొ చ్చారు.

చంద్రముని, గంగ దిగ్గున లేచి దండాలు పెట్టి మంచం దులిపి వారిని కూర్చోబెట్టారు.

"వీరు శివన్నగారు, భట్టుగారు. రాయలవారి కొలువులో పెద్ద ఉద్యోగులు. పన్నుల వసూలు తనిఖీ నిమిత్తం రాచవీడు నుంచి పొత్తపి పోతూ విశ్రాంతి కోసం మా బలదేవపల్లిలో రెండు రోజుల మజిలీ వేశారు. మంచి ఎర్రచందనం బొమ్మలు కావాలంటే ఏరు దాటించి మీరాళ్ళమడుగు తీసుకొచ్చాను" చెప్పాడు ధర్మయ్య

"బీదవాళ్ళం. తమరి స్తోమతుకు తగిన మర్యాదలు చేయ లేం. చల్లని మజ్జిగ తీసుకుంటారా? ధర్మయ్యగారు ఈ గ్రామ పెద్దే కాదు. మాకు తండ్రిలాంటివారు" – వినయంగా అన్నాడు చంద్రముని.

"నిన్న మనం వెళ్ళిన ఇళ్ళ వాళ్ళు ఇతనికి అన్నలు. వీళ్ళంతా అయిదుగురు అన్నదమ్ములు. ఇతను ఆఖరివాడు,

కె.వి.రమణారావు

రెండో భార్య కొడుకు. వీళ్ళు, మరికొన్ని కుటుంబాలవాళ్ళే ఈ బొమ్మలు చేస్తారు. ఏటివార కొంత వ్యవసాయం కూడా ఉంది. వీరిదో ప్రత్యేక కులం. వీళ్ళందరికీ పేరు చివర 'ముని' ఉంటుంది. విద్య పరాధీనం కాకూడదని వీళ్ళకు కట్టుబాట్లెక్కువ" – వివరించాడు ధర్మయ్య

"నువ్వు కావ్యాలు రాసినావని చెప్పినాడు ధర్మయ్య. చిన్నప్పుడు తాళ్ళపాకలో పెరిగినావంటకదా. అన్నమయ్య వారసుల ఇంటిలో పెరగడం ఎంత భాగ్యం. తిరుమలేశుని దయ" అన్నాడు ఇద్దరిలో పెద్దవాడైన శివన్న.

"ఇతనికి కవిత్వం అబ్బిందిగాని కులవృత్తి పోయింది. ఆడ పనులూ మగ పనులూ అన్నీ పాపం ఈ గంగే చేస్తుంది. ఈమె తండ్రిది గండికోట. సైన్యంలో పనిచేసేవాడు. ఉత్తర దేశాలు తిరిగినవాడు. సంస్కరణాభిలాషి. కూతురికి సంఘ సేవేకాదు యుద్ధవిద్యలూ నేర్పించినాడు. ఈమె ఇట్లా కన బడుతుందిగాని అసాధ్యురాలు.... ఏం లాభం చివరికి ఈ కవీశ్వరుడికి కట్టబెట్టినాడు"

"పనులదేముందయ్యా, పేరుకు మా కులం పెద్దదేగానీ, నాలుగక్షరాలు నేర్చినవాళ్ళే లేరు. మరి కవంటే గొప్పేకదా" – సిగ్గుపడుతూ భర్తను వెనకేసుకొచ్చింది గంగ.

"తరువాత సిగ్గుపడుదువుగానీ వీళ్ళకు మీ బొమ్మలు చూపించు" – నవ్వాడు ధర్మయ్య.

లోపలికెళ్ళి ఓ గంపనిండా బొమ్మలు తెచ్చి చాప పరిచి వాళ్ళ ముందర వరసగా పేర్చింది గంగ.

"ఇది ఎర్రచందనం, మేం దీన్ని బొమ్మ కొయ్య అంటాం. కఠినంగా ఉంటుంది. మీ వైపు దొరికే చందనం మెత్తన. రూపు బాగా వస్తుంది" అంది గంగ.

"ఈ బొమ్మలు నిన్న వీళ్ళ అన్నల ఇళ్ళలో చూసిన బొమ్మల కంటే బావున్నాయి" అన్నాడు ఇద్దరిలో చిన్నవాడైన భట్టు.

గంగ కొంచెం కలవరపడింది.

"ఈ బండ కొయ్యలో ఇలాంటి పనితనం ఎప్పుడూ చూడలేదు" – బొమ్మలను తదేకంగా చూస్తూ అన్నాడు శివన్న.

"ఇదంతా ఈమె పనితనం. పెళ్ళై ఇక్కడి కొచ్చాకే నేర్చుకుంది" – మెచ్చుకున్నాడు ధర్మయ్య.

శివన్న భట్టులు వాళ్ళ దగ్గరున్న బొమ్మలన్నీ ఖరీదు చేశారు.

చంద్రముని లోపలికి వెళ్ళి ఒక పెద్ద వెంకటేశ్వరుని బొమ్మ, తాటాకుల కట్టతెచ్చి శివన్న చేతికిస్తూ, "చక్రవర్తుల వారి పట్ల మా గౌరవానికి నిదర్శనంగా ఈ తిరుమలేశుని బొమ్మ, స్వామి వారి మీద నేను రాసిన శతకం అందజేయ గలరా?" అన్నాడు చంద్రముని.

"మీరు కానుకగా పంపించినా దీన్ని రాయలవారికి అందించే తాహతు మాకెక్కడిది. అయినా ప్రయత్నిస్తాం" – ఆ బొమ్మ పనితనానికి అబ్బురపడుతూ వాటిని జాగ్రత్తగా అందుకున్నాడు శివన్న.

"మీరింకా కొన్నాళ్ళుంటే మరిన్ని మంచి బొమ్మలు తయారుచేసివ్వగలం" అంది గంగ

"రేపే మా ప్రయాణం. రాయలవారి రాజ్యంలో సకాలంలో పనులు కాకపోతే కుత్తుకల కత్తిరింపే. ఇప్పటికీ ఈ కడప మండలంలోనే కాళ్ళీడుస్తున్నాం. ఇక పొత్తపి చేరేదెన్నడు, ఉదయగిరి వెళ్ళేదెప్పుడు"

"పొత్తపి పక్కనేగా. మరొక్క రోజాగండి. ఇది శరత్కాలం. రేపు ఆశ్వీయుజ పున్నమి. రేపు మధ్యాహ్నం ఇక్కడికి దగ్గర్లో ఒక అద్భుతం జరుగుతుంది. మీరు తప్పక చూసి వెళ్ళాలి"



– అడ్డు వేశాడు ధర్మయ్య

"ఏమిటో ఆ అద్భుతం?" – భట్టు ఉత్సుకత చూపించాడు.

ఏదో చెప్పబోయిన చంద్రమునిని వారించి, "రహస్యం, రేపు మీరే చూస్తారుగా" – ఊరిస్తూ లేచి బయటికి దారి తీశాడు ధర్మయ్య.

ఉత్తరం నుంచి దక్షిణానికి యోజనాలుగా వ్యాపించిన ఎత్తైన కడప కొండల శ్రేణుల మధ్య పొడవాటి లోయలో శ్వేతనాగులా మెలికలు తిరుగుతూ ప్రవహిస్తుంది బాహుదా నది. సరిగ్గా శ్రేణుల మధ్య, నదికి ఈ గట్టున బలదేవపల్లి గ్రామం. అటువైపున రాళ్ళమడుగు చిన్న పల్లెటూరు. ఈ రెండు ఊళ్ళూ, నది పారే లోయ తప్ప తక్కినదంతా వేల అడుగుల ఎత్తైన కొండలు, ఎర్రచందనం మెండుగా ఉన్న దట్టమైన కీకారణ్యం.

ఆ రాత్రి వికలమైన మనస్సుతో నిద్రపట్టలేదు గంగకి. విజయనగరం వాళ్ళు బొమ్మలన్నీ గంగ దగ్గరే కొన్నారన్న అక్కసుతో తోడికోడళ్ళు ఆ సాయంత్రం పెద్ద రచ్చ చేశారు. తనకి పెద్దంతరం, చిన్నంతరం లేదని, అన్ని కులాలనూ కలిపేసుకుని కుల గౌరవం మంటగలుపుతున్నాననీ, తనవల్ల వాళ్ళు చుట్టుపక్కల తలెత్తుకోలేకుండా ఉన్నారని, బొమ్మలు కొనడానికి వచ్చిన వాళ్ళని సిగ్గులేకుండా ఆకట్టుకుంటాననీ, డొంకతిరుగుడుగా తనని నానామాటలూ అన్నారు.

పక్కకి ఒత్తిగిలి భర్త వైపు చూసింది. నిద్రలో అతని

(మిగతా భాగం పత్రికలో చదవండి)



# ఆకాశవాణిలో నా అనుభవాలు

(గత సంచిక తరువాయి)

'**మ**న జీవితాల్లోంచి వెలుగు వెళ్ళిపోయింది; ఇప్పుడెక్కడ చూసినా చీకటే...' – మహాత్మాగాంధీ హత్య జరిగిన సందర్భంలో జవాహర్‌లాల్ నెహ్రూ అన్న మాటలివి.

సుమారు పదహారు సంవత్సరాల తర్వాత జవాహర్‌లాల్ మరణించినప్పుడు కూడా దేశ ప్రజల్లో చాలామంది ఇదే విధంగా భావించారు.

మరో ఇరవయ్యేళ్ళ తర్వాత ఇందిరాగాంధీ హత్య జరిగినప్పుడు మళ్ళీ ఈ విధమైన మాటలే వినిపించాయి.

ఇంకో ఏడేళ్ళయినా గడిచాయో లేదో – ఆమె కుమారుడు రాజీవ్ గాంధీ తమిళ ఉగ్రవాదుల చేతుల్లో మరణించాడు. మరోసారి దేశమంతటా విషాద మేఘాలు ఆవరించాయి.

1964 మే నెల ఇరవయ్యేడో తేదీన అప్పటి ప్రధాన మంత్రి జవాహర్‌లాల్ నెహ్రూ మరణవార్తను ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం నించి తెలుగులో ముందుగా నేనే ప్రకటించిన సంగతి ఈ వ్యాస పరంపర ప్రారంభంలోనే ప్రస్తావించాను. అప్పటికి నేను న్యూస్ రూమ్‌లో లేను; ఎనౌన్సర్‌గా ఉన్నాను. 'ముఖ్య ప్రకటన' రూపంలో ఈ వార్త శ్రోతలకి వినిపించాను. అయితే – ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీల హత్యలు జరిగిన సందర్భాల్లో న్యూస్ రీడర్‌గా ఆ వార్తలు చదవడమే కాకుండా, ఆ వార్తల తయారీకి సంబంధించిన బాధ్యతలు కూడా చాలమటుకు నేనే నిర్వహించాల్సి వచ్చింది.

1984 అక్టోబర్, 31వ తేదీన ఉదయం తొమ్మిదిన్నర ప్రాంతంలో ఢిల్లీలోని ప్రధానమంత్రి అధికారిక నివాసంలో శ్రీమతి ఇందిరాగాంధీని ఆమె అంగరక్షకులే కాల్చి చంపారు. సిక్కు మతానికి చెందిన ఒక తీవ్రవాద వర్గాన్ని అణిచివేసే చర్యల్లో భాగంగా ఇందిరాగాంధీ ఆదేశాల మేరకు ఆ ఏడాది జూన్‌లో అమృత్‌సర్‌లోని స్వర్ణదేవాలయంపై భారతసైన్యం దాడి చేసింది. దేశవిదేశాల్లో వున్న సిక్కులందరూ ఈ సైనిక చర్యని తీవ్రంగా నిరసించారు. తమ కత్యంత పవిత్రమూ పూజ్యనీయమూ అయిన స్వర్ణదేవాలయం అపవిత్రమైపోయిందనీ, తమ మతానికీ, మనోభావాలకీ తీరని అపచారమూ, అగౌరవమూ జరిగాయనీ వారంతా భావించారు. దీనికంతటికీ బాధ్యురాలైన ఇందిరాగాంధీ క్షమార్హురాలు కాదని మతోన్మాదులు కక్ష బూనారు. ఆమె అంగరక్షకుల్నే ప్రోత్సహించి, ప్రేరేపించి ఆమెని హత్య చేయించారు.

రాష్ట్రపతులు, ప్రధాన మంత్రుల వంటి దేశాధినేతలు వృద్ధాప్యం, అనారోగ్యం వంటి సహజ కారణాల వల్ల మరణించినా, ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయినా, హత్యలకు గురైనా ఆ వార్తలు అంత త్వరగా బయటి ప్రపంచానికి తెలియనివ్వరు. అధికార పూర్వకంగా అలాంటి ప్రకటన వెలువడటానికి ముందు జరగవలసిన ఏర్పాట్లు, తతంగాలూ చాలా వుంటాయి. ఇందిరాగాంధీ హత్య జరిగినప్పుడూ అలాగే జరిగింది. ఆకాశవాణి అనేది కేంద్ర ప్రభుత్వంలో భాగమైన ప్రసార సాధనం. అయినప్పటికీ శ్రీమతి గాంధీ మరణించిన ఐదారు గంటల తర్వాత గాని ఆకాశవాణి ఆ వార్త ప్రకటించలేకపోయింది. అధికార ప్రకటన వెలువడకపోయినా, తమ కందిన సమాచారాన్ని బట్టి వార్తాసంస్థలూ వార్తాపత్రికలూ ఇలాంటి వార్తల్ని కాస్త ముందుగానే ప్రకటించగలవుగాని ఆకాశవాణి, దూరదర్శన్ వంటి ప్రభుత్వ ప్రసార సాధనాలు ఆ పని చెయ్యలేవు.

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రపు ప్రాంతీయ వార్తా విభాగంలో – ఆ పూట బులెటిన్‌కు కవసరమైన వార్తల కోసం పి.టి.ఐ., యు.ఎన్.ఐ. వంటి వార్తా సంస్థల టెలిప్రిం

పి. వెంకట్రామయ్య

టర్ల ద్వారా వచ్చిన కాగితాలన్నీ యథాలాపంగా తిరగేస్తున్న మాడపాటి సత్యవతిగారు ఒక్క పళాన ఉలిక్కిపడ్డారు; దాదాపు అరిచినంత పనిచేశారు. పి.టి.ఐ.లోనో, యు.ఎన్.ఐ.లోనో గాని "Prime Minister Indira Gandi was Shot At" *(ప్రధానమంత్రి ఇందిరాగాంధీపై కాల్పులు జరిగాయి)* అన్న ఫ్లాష్ న్యూస్ వెలువడింది! ఆ తర్వాత మరికొంతసేపు మరే వివరాలూ లేకుండా మళ్ళీ మళ్ళీ అదే వార్త వచ్చింది. సత్యవతిగారూ, నేనూ, న్యూస్‌రూమ్‌లోని ఇతర సిబ్బందీ న్యూస్ ఏజెన్సీల (వార్తా సంస్థలు) టెలీప్రింటర్ల చుట్టూ చేరాం. అసలేం జరిగిందో, ఇందిరాగాంధీ ఎలా వుందో నన్న ఆందోళనతో, ఉత్కంఠతో ఎదురుచూడగా చూడగా మెల్ల మెల్లగా ఒక్కో వివరమూ అందసాగింది. వార్తాసంస్థల ద్వారాగాని, ఇతర విధాలగాని ఇందిరాగాంధీ మరణించిం దన్న నిర్దిష్ట ప్రకటన వెలువడకపోయినా కాస్సేపటికి ఆ మాట మా కర్థమైపోయింది.

ప్రధానమంత్రి అధికారిక నివాసంలోనే ఆమె అంగ రక్షకులే ఇద్దరు ఆమెపై కాల్పులు జరిపారు; ఆమె అక్కడి కక్కడే కుప్పకూలిపోయారు; వెంటనే ఆస్పత్రికి తరలించారు; డాక్టర్లు పరీక్షిస్తున్నారు; చికిత్స చేస్తున్నారు; ఆమె శరీరం మీద ఇన్ని బుల్లెట్ దెబ్బలు కనిపిస్తున్నాయి... ఇలాంటి వివరాలన్నీ పదే పదే వినపడుతున్నాయిగాని అసలామె సజీవంగా వుందా లేదా అన్న విషయం మాత్రం స్పష్టంగా తెలియడానికి చాలాసేపు పట్టింది. ఇందిరాగాంధీ మరణిం చిందన్న వార్త రూఢిగా తెలియగానే సత్యవతిగారు హతాశు రాలైపోయారు. జవాహర్‌లాల్ నెహ్రూ అన్నా ఇందిరాగాంధీ అన్నా ఆమెకి చాలా ఇష్టం. ఆమె కుటుంబమంతా ప్రధా నంగా కాంగ్రెస్ వాదులు... జాతీయోద్యమంలో, స్వాతంత్ర్య పోరాటంలో, నిజాం వ్యతిరేక పోరాటంలో పాల్గొన్న దేశ భక్తులు (సత్యవతిగారి తాతగారు మాడపాటి హనుమంత రావుగారి సోదరులు).

ప్రధానమంత్రులు, రాష్ట్రపతులవంటి దేశాధినేతలు మరణించినప్పుడు – ముఖ్యంగా పదవిలో వుండగా మర ణించినప్పుడు – ఆ వార్త వెలువడింది మొదలు వారి అంత్య క్రియలు పూర్తయ్యేవరకూ, ప్రభుత్వం ప్రకటించిన సంతాప దినాలు ముగిసే వరకూ ఆకాశవాణి కార్యక్రమాల రూపు రేఖలు పూర్తిగా మారిపోతాయి. విషాద సంగీతం, భక్తి సంగీతం, వార్తలు, వార్తా సంబంధిత కార్యక్రమాలు, విషయ గాంభీర్యంగల ప్రసంగాలు, ప్రముఖుల సందేశాలు –



ఇలాంటివి తప్ప మరో విధమైన కార్యక్రమాలు వినిపించవు. ఇక ఇలాంటి సందర్భాల్లో ఆకాశవాణి వార్తా ప్రసారాల రూపకల్పన అన్నది న్యూస్ రూమ్ సిబ్బందికి నిజంగా కత్తి మీద సాము వంటిదే! ఎలాంటి వార్తలు ఇవ్వాలి, ఎలాంటివి ఇవ్వకూడదు, ఇచ్చే వార్తలు ఏ విధంగా ఏ మేరకు ఇవ్వాలి అన్న విషయంలో ఎన్నో లిఖిత, అలిఖిత నియమాలూ, నిబంధనలూ, ఆంక్షలూ, అడ్డంకులూ వుంటాయి.

వీటన్నిటికీ తోడు వివిధ రాజకీయ పక్షాల నాయకులు – ముఖ్యంగా అధికార పక్ష నాయకులు – (వారు ప్రముఖులే కానక్కర్లేదు; గల్లీ నించి ఢిల్లీ స్థాయి వరకూ అందరూ)

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*



## బకాయిదారులైన చందాదారులకు ముఖ్య గమనిక!

ప్రతీ నెలా మీకు 'రచన' అందే కవరు మీది చిరునామా లేబుల్ మీద మీ చందాకాలపరిమితి ఎప్పటిదాకా ఉన్నదో ఆ సంచిక సంఖ్య ఉంటుంది.

ఉదాహరణకు అక్కడ 250 అని ఉంటే మీ చందాకాలపరిమితి మూడు సంచికల క్రితం ముగిసిందని తెలుసుకోగలరు – ఈ సంచిక సంఖ్య 253 కాబట్టి!

దీని ప్రకారం మీ చందాకాలపరిమితి ఎప్పుడు ముగిసిందో/ముగుస్తుందో ఎప్పటికప్పుడు తెలుసుకోగలరు.

చాలామంది చందాదారులు ఈ పద్ధతి ననుసరించి సక్రమంగా చందా పొడిగించుకుంటున్నారు. మిగిలిన వారి కోసమే ఈ వివరణ!

రిమైండర్ కోసం వేచి చూడకుండా దయచేసి మీ చందా పొడిగించుకుని సహకరించ మనవి!

### చందాదారులు కండి!
### కొంత సొమ్ము ఆదా చెయ్యండి!

**విడి ప్రతి వెల : రు. 30/- :: US $ 7**

**స్వదేశీ చందా వివరాలు :**

**24 సంచికలకు :: రు. 700 మాత్రమే!**
**(రు. 20 ఆదా!)**

**36 సంచికలకు :: రు. 1050 మాత్రమే!**
**(రు. 30 ఆదా!)**

**48 సంచికలకు :: రు. 1400 మాత్రమే!**
**(రు. 40 ఆదా!)**

**60 సంచికలకు :: రు. 1750 మాత్రమే!**
**(రు. 50 ఆదా!)**

**100 సంచికలకు :: రు. 2800 మాత్రమే!**
**(రు. 200 ఆదా!)**

**జీవిత చందా : రు. 7000 మాత్రమే!**

**విదేశీ చందా వివరాలు :**

**సర్ఫేస్ మెయిల్ ద్వారా**

**12 సంచికలకు - US $ 66 (US $ 18 ఆదా!)**
**60 సంచికలకు - US $ 330 (US $ 90 ఆదా!)**
**జీవిత చందా - US $ 400**

**ఎయిర్ మెయిల్ ద్వారా**

**12 సంచికలకు - US $ 105 (US $ 18 ఆదా!)**
**60 సంచికలకు - US $ 368 (US $ 90 ఆదా!)**
**జీవిత చందా - US $ 450**

గమనిక : విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.

### చందా కూపను
**(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)**

పేరు :..........................................................................................

పత్రిక పంపవలసిన
పూర్తి చిరునామా :

.......................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

Sub. Code No.

Amount ` ..................................................................

D.D/Cheque/M.O. No : ........................ Date.................

To be drawn in favour of "**M/s. RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add ` **50/-** (for amounts upto ` 1000/-) and ` **.65/-** (for amounts above ` 1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date : Siganture

**253**

**1-9-286/2/P,**
**రాంనగర్ గుండు దగ్గర; విద్యానగర్,**
**హైదరాబాద్ - 500 044**
**ఫోన్ : 040 - 27071500**

Your e-mail ID : ...................................................................

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020

## త్వరలో ప్రారంభం!




'గోదావరి కథలు'

రచయిత

**బి.వి.ఎస్. రామారావుగారి**

సరికొత్త నవల

**పావన గోదావరీ తీర జీవనసరళికి సజీవ దర్పణం**

# 'మరో పుష్కరమ్'